క్లుప్తంగా

జొన్నవాడలో అన్నదానం



బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జొన్నవాడలో వైఎస్సార్‌సీపీ నేతలు మంగళవారం అన్నదానం చేశారు. ముందుగా కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు మురళీకృష్ణ, బాలకృష్ణ, శివ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వాత్సల్య ఆశ్రమంలో..



విడవలూరు : ఎమ్మెల్యే ప్రసన్న జన్మదినం సందర్భంగా నెల్లూరు బీవీనగర్‌లోని వాత్సల్య ఆశ్రమంలో సచివాలయ కన్వీనర్ కాటంరెడ్డి నవీన్‌కుమార్‌రెడ్డి మంగళవారం విద్యార్థులకు అన్నదానం చేశారు. అనంతరం వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కాటంరెడ్డి లక్ష్మి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూండ్ల అచ్యుత్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బెజవాడ గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

నేత్రపర్వం.. వీరభద్రస్వామి కల్యాణం



మనుబోలు : మనుబోలు బస్టాండ్ సెంటర్‌లో ఉన్న వీరభద్రస్వామి దేవస్థానం వద్ద సోమవారం అర్ధరాత్రి వీరభద్రస్వామి–భద్రకాళి వివాహం నేత్రపర్వంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని విద్యుద్దీపాలతో అందంగా ముస్తాబు చేశారు. వివిధ రకాల పుష్పాలతో కల్యాణ మండపాన్ని తీర్చిదిద్దారు. అర్చకుడు శ్రీనివాసులు వేదమంత్రోచ్చారణల మధ్య స్వామి, అమ్మవారి వివాహాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు హాజరై కల్యాణాన్ని తిలకించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. నెల్లూరుకు చెందిన భాగవతుల విజయరాఘవేంద్ర– శైలజ, మనుబోలుకు చెందిన గూడూరు పెంచలయ్య– జ్యోతి దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు.

కృష్ణపట్నం ప్రగతికి ప్రణాళికలు



గ్రామ నేతలతో మాట్లాడుతున్న ఫౌండేషన్ ప్రతినిధులు

ముత్తుకూరు : మిచాంగ్ తుపాన్ ప్రభావానికి గురైన కృష్ణపట్నం గ్రామ పంచాయతీలో అదానీ ఫౌండేషన్ ప్రతినిధులు మంగళవారం పర్యటించారు. మూడు ఆర్వో ప్లాంట్ల అభివృద్ధి, పారిశుద్ధ్యం మెరుగుపరిచే అంశాలను ఉపసర్పంచ్ రాగాల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యుడు ప్రసాద్‌శర్మ, పంచాయతీ కార్యదర్శి మస్తాన్‌లతో చర్చించారు. నిరంతరం తాగునీరు సరఫరా చేసే విషయాన్ని సమీక్షించారు. ఆర్గానిక్ ఫార్మింగ్, వర్మీ కంపోస్ట్, సేంద్రియ ఎరువుల తయారీ కేంద్రాల ఏర్పాటుపై ప్రజాప్రతినిధుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఫౌండేషన్ ప్రతినిధులు రాజేష్‌రంజన్, రమేష్‌బాబు పాల్గొన్నారు.

దెబ్బతిన్న ఇళ్ల పరిశీలన



కోవూరు : మండలంలోని పడుగుపాడు, కోళ్లమిట్ట, ఇనమడుగు ప్రాంతాల్లో మిచాంగ్ తుపాన్ కారణంగా దెబ్బతిన్న ఇళ్లను తహసీల్దార్ పద్మజ, గృహ నిర్మాణశాఖ ఏఈ మాధవయ్య మంగళవారం పరిశీలించారు. పూర్తిగా దెబ్బతిన్న ఇళ్ల నివేదికను తయారు చేసి జిల్లా కలెక్టర్‌కు పంపిస్తామన్నారు.

పంట నష్టంపై ఆరా



ఇందుకూరుపేట : మండల పరిధిలో తుపాన్ కారణంగా దెబ్బతిన్న పంటలను ప్రత్యేక బృందం మంగళవారం పరిశీలించింది. ఇందుకూరుపేట, జంగంవానిదొరువు తదితర గ్రామాల్లో వరితో పాటు అరటి పంటల నష్టంపై ఆరాతీశారు. ఈ బృందంలో వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి శారదా జయలక్ష్మీదేవి, ఏడీఆర్ సి.రమణ, తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నుంచి వినీత, శ్రీలక్ష్మి, పరమశివం, మధు, నెల్లూరు వ్యవసాయ పరిశోధన స్థానం నుంచి శివజ్యోతి, విజయ్‌కుమార్ నాయక్, ఏడీ రాజ్‌కుమార్, ఏఓ రఘునాథ్‌రెడ్డి ఉన్నారు.

బాధితులకు ప్రభుత్వం బాసట

మిచాంగ్ తుపాన్ వల్ల నష్టపోయిన ప్రజలకు, రైతులకు రాష్ట్ర ప్రభుత్వం బాసటగా నిలుస్తోంది. ఇళ్లల్లోకి నీరు చేరి ఇబ్బందులు పడిన వారికి నిత్యావసర సరుకులతో పాటు రూ.2,500ల నగదును ఆయా ప్రాంతాల్లో అధికారులు, వైఎస్సార్ సీపీ నేతలు అందజేశారు. అలాగే పొలాల్లోకి నీరు చేరి నష్టపోయిన రైతులకు 80 శాతం సబ్సిడీపై వరి విత్తనాలను అందించారు.

- వరద బాధితులకు నిత్యావసర సరుకులు, నగదు
- రైతులకు రాయితీ విత్తనాల పంపిణీ



కొడవలూరు : కమ్మపాళెంలో రాయితీ వరి విత్తనాల పంపిణీ

కొడవలూరు : తుపాన్ ప్రభావంతో వరినార్లు దెబ్బతిన్న రైతులకు మండలంలోని కమ్మపాళెం ఆర్బీకేలో 80 శాతం రాయితీపై మంగళవారం వరి విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఓ లక్ష్మి మాట్లాడుతూ రాయితీపై వరి విత్తనాలు అవసరమైన రైతులు సంబంధిత ఆర్బీకేలో సంప్రదించి పొందాలని సూచించారు. కార్యక్రమంలో వీఏఏలు ఒ.సుజిత్, టి.కవిత, కె.శ్రావ్య పాల్గొన్నారు.

మండల కేంద్రంలో..

విడవలూరు : తుపాన్ కారణంగా నష్టపోయిన రైతులకు కేఎన్ఎమ్ 1638 రకం వరి విత్తనాలను 80 శాతం సబ్సిడీపై స్థానిక రైతుభరోసా కేంద్రంలో మంగళవారం అందించినట్లు ఏఓ పి.వెంకట కృష్ణయ్య అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూండ్ల అచ్యుత్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ బెజవాడ గోవర్ధన్‌రెడ్డి, మండల గౌరవాధ్యక్షుడు కాటంరెడ్డి నవీన్‌రెడ్డి, స్థానిక నేతలు పాశం శ్రీహరిరెడ్డి, రవీంద్రరెడ్డి పాల్గొన్నారు.

ఆల్తుర్తిలో నిత్యావసరల పంపిణీ

పొదలకూరు : మండలంలోని ఆల్తుర్తిలో తుపాన్ బాధితులకు మంగళవారం నిత్యావసర సరుకులు అందజేశారు. మంత్రి కాకాణి ఆదేశాల మేరకు ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యం, పామాయిల్ ప్యాకెట్, కిలో కందిపప్పు, కిలో ఉల్లిగడ్డలు, కిలో ఆలుగడ్డలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ ఉపసర్పంచ్ ఖాదర్‌బాషా, వీఆర్వో సురేష్, డీలర్ ప్రసన్న పాల్గొన్నారు.

- పొదలకూరు పంచాయతీ వెంకటేశ్వరనగర్‌లో మిచాంగ్ తుపాన్ వల్ల ఇబ్బందులు పడిన 150 గిరిజన కుటుంబాలకు మంత్రి కాకాణి ఆదేశాల మేరకు ప్రభుత్వ సాయాన్ని మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో వీఆర్వో సంధ్య, వార్డుమెంబర్ అంకయ్య, సచివాలయ కన్వీనర్ సుధాకర్ పాల్గొన్నారు.



విడవలూరు : సబ్సిడీ విత్తనాలను అందజేస్తున్న నేతలు



పొదలకూరు : సరుకులను అందజేస్తున్న ఉప సర్పంచ్



పొదలకూరు : వెంకటేశ్వరనగర్‌లో..

‘ఆడుదాం ఆంధ్రా’ను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న ఆర్డీఓ మలోలా

మనుబోలు : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ‘ఆడుదాం ఆంధ్రా’ క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని ఆర్డీఓ మలోలా పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులతో ఆయన మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు క్రీడోత్సవాలకు సహకరించాలని కోరారు. గ్రామాల్లో క్రీడా పోటీలు జరిగే సమయంలో నిర్వాహకులు, క్రీడాకారులకు వసతులు కల్పించాలన్నారు. సచివాలయ, మండల, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలు జరుగుతాయన్నారు. ఈనెల 15 నుంచి పోటీలు మొదలవుతాయని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీపీ వజ్రమ్మ, మండల ఉపాధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, ఎంపీడీఓ ప్రసాద్, ఈఓపీఆర్డీ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు సత్కారం



ఎస్సై అజయ్‌కుమార్‌కు ప్రశంసాపత్రం అందజేస్తున్న ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి

మనుబోలు : మిచాంగ్ తుపాన్ సమయంలో ఉత్తమ సేవలందించిన మనుబోలు ఎస్సై అజయ్‌కుమార్‌ను ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి మంగళవారం తన కార్యాలయంలో అభినందించి అవార్డు అందజేశారు. ఇటీవల తుపాన్ సమయంలో మండలంలోని కొలనకుదురు గ్రామంలో వరద పోటెత్తడంతో చెరువు తెగిపోయే పరిస్థితి నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై అజయ్‌కుమార్ వెంటనే కొలనకుదురు చేరుకుని జేసీబీని తెప్పించి గ్రామస్తుల సహకారంతో వరద నీటిని దారి మళ్లించేందుకు రోడ్డును తవ్వించి గ్రామం ముంపునకు గురికాకుండా రక్షించారు. ఎస్సై ధైర్య సాహసాలను గుర్తించిన ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి ఆయనను అభినందించి ప్రశంసాపత్రం అందజేశారు.

జైహో సమ్మేళనాన్ని విజయవంతం చేయండి



ఇందుకూరుపేట : పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జైభారత్ ప్రతినిధులు

ఇందుకూరుపేట : మండలంలోని పల్లిపాడులో ఉన్న పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో ఈనెల 19న జరిగే జైహో రెండో జాతీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని జైభారత్ జాతీయ కార్యదర్శి లోక్‌నాథ్ పిలుపునిచ్చారు. మండలంలోని ఇందుకూరుపేట దళితవాడలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆయన మంగళవారం కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతిని ఏకం చేసేందుకు, మతోన్మాదులను నిర్మూలించేందుకు జైహో సమ్మేళనాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో జైభారత్ జాతీయ కార్యవర్గ సభ్యులు కార్తీకేయ పోలవరపు, శ్యాంసుందర్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

- **తోటపల్లిగూడూరు :** పల్లిపాడు గాంధీ ఆశ్రమంలో జరుగనున్న జైహో రెండో జాతీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని జైభారత్ జాతీయ కార్యదర్శి లోక్‌నాథ్ పిలుపునిచ్చారు. తోటపల్లిగూడూరులో ఆయన మంగళవారం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల నుంచి ప్రతినిధులు జైహో సమ్మేళనానికి వస్తారని వెల్లడించారు.

సీహెచ్‌సీకి ట్రెయినీ కలెక్టర్



ఆస్పత్రి వైద్యులతో మాట్లాడుతున్న ట్రెయినీ కలెక్టర్ సంజనా సిన్హా

కోవూరు : స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ట్రెయినీ కలెక్టర్ సంజనా సిన్హా మంగళవారం పరిశీలించారు. ముందుగా ఎక్స్‌రే రూమ్‌ను, ఆపరేషన్ థియేటర్‌ను సందర్శించారు. ఇక్కడ ప్రజలకు అందిస్తున్న వైద్యసేవలు, సదుపాయాలు, రోజులో ఎంత మందికి వైద్యం అందిస్తున్నారు.. తదితర వివరాలను ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజేతను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహిళా వార్డుకు వెళ్లి రోగులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె బీపీ టెస్ట్ చేయించుకున్నారు. ఆమెతో పాటు డీఎంహెచ్ఓ పెంచలయ్య కూడా పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో వైద్యులు వెంకటపతి, ఆయుర్వేద వైద్యులు, సీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని ఆదరించాలి



వలంటీర్లకు కరపత్రాల సంచి పంపిణీ

తోటపల్లిగూడూరు : రాష్ట్రాభివృద్ధికి వైఎస్సార్ సీపీని ఆదరించాలని వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు ఉప్పల శంకరయ్యగౌడ్ అన్నారు. మండలంలోని మాచర్లవారిపాళెం సచివాలయ పరిధిలో ‘వై ఏపీ నీడ్స్ జగన్’ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా వలంటీర్లకు కరపత్రాల సంచులను అందజేశారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ తలమంచి సురేంద్రబాబు, పార్టీ నేతలు దువ్వూరు ప్రకాష్‌రెడ్డి, కైలాసం గోపి, బి.శేఖర్, చింతల శ్రీనివాసులు పాల్గొన్నారు.

నేడు ‘ఆడుదాం ఆంధ్రా’పై శిక్షణ

పొదలకూరు : ‘ఆడుదాం ఆంధ్రా’పై స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఉదయం 11 గంటలకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఎంపీడీఓ నగేష్‌కుమారి మంగళవారం తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, పీఈటీలు, డిజిటల్ అసిస్టెంట్లు, ప్రతి సచివాలయం నుంచి ఇద్దరు వలంటీర్లు హాజరు కావాల్సిందిగా సూచించారు.

దుప్పట్ల పంపిణీ

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : మండలంలోని రేబాల గ్రామం కొత్తూరులో ఉన్న ఆషాదీప్ అనాథాశ్రమంలో మంగళవారం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత ఇస్రాయిల్ మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకుడు శేషాద్రి పాల్గొన్నారు.

అన్నదాన భవనం పరిశీలన

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: జొన్నవాడలోని కామాక్షితాయి ఆలయంలో నిర్మిస్తున్న నూతన అన్నదాన భవనాన్ని ఆలయ చైర్మన్ లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు మంగళవారం పరిశీలించారు. కాంట్రాక్టర్‌కు పలు సలహాలు, సూచనలు చేశా రు. త్వరలో అన్నదాన భవనం భక్తులకు అందుబాటులోకి తీసుకొస్తామని ఆయన తెలిపారు.

నేత్రదానం



సువార్తమ్మ

విడవలూరు: విడవలూరులోని దళితవాడకు చెందిన కాగొల్లు సువార్తమ్మ (70) సోమవారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందగా, కుటుంబసభ్యుల కోరిక మేరకు ఆమె నేత్రాలను మంగళవారం దానం చేశారు. మనసేవ సంస్థ నిర్వాహకుడు దేవళ్ల శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో వైద్యులు నేత్రాలను సేకరించారు.

వడ్డెర పాదయాత్రకు ఘన స్వాగతం



కొడవలూరు : వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని పాదయాత్ర చేస్తున్న తురకా అమర్‌నాథ్‌కు బుచ్చిరెడ్డిపాళెం నాగాయగుంట వద్ద మంగళవారం వడ్డెర నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి కొడవలూరు మండలం పెమ్మారెడ్డిపాళెం వరకు పాదయాత్ర సాగించారు. సర్పంచ్ సీహెచ్.రాజశేఖర్, వడ్డెర సంఘ నేతలు పి.మల్లికార్జున, జి.నాగభూషణం, వి.వెంకటేశ్వర్లు, జి.గోపి, రమణయ్య, లీలయ్య ఉన్నారు.

ఆంజనేయస్వామికి విశేష పూజలు

పొదలకూరు : పట్టణంలోని మారుతీనగర్‌లో ఉన్న వీర అభయాంజనేయస్వామికి అర్చకులు మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయం ఆకుపూజ, అభిషేకాలు, పూజలు, సాయంత్రం స్వామికి పల్లకిసేవ గావించారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం



హాజరైన భక్తులు



కల్యాణోత్సవాన్ని జరిపిస్తున్న అర్చకులు

ఇందుకూరుపేట : మండలంలోని మైపాడులో కొలువైన అన్నపూర్ణాంబ సమేత ప్రసన్న విశ్వేశ్వరస్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణం మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. తొలుత స్వామి, అమ్మవార్లను విశేషంగా అలంకరించి ఆలయ ఆవరణలో కొలువుదీర్చారు. నెల్లూరుకు చెందిన వేద పండితుడు మాచవోలు రమేష్‌శర్మ ఆధ్వర్యంలో ఆలయ అర్చకుడు బండారు ప్రభాకర్‌శర్మ శాస్త్రోక్తంగా కల్యాణాన్ని జరిపించారు. భక్తులు విశేషంగా తరలివచ్చి కల్యాణాన్ని వీక్షించారు. మధ్యాహ్నం కార్తీక వనభోజనాలు నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల గ్రామోత్సవం ఆలయం వద్ద నుంచి సముద్ర తీరం వరకు వేడుకగా సాగింది. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కనుపూరు సురేంద్రబాబు, ఈఓ తాతా శ్రీనివాసులు, సర్పంచ్‌లు వెంకయ్య, సురేంద్ర, కృష్ణయ్య పాల్గొన్నారు.

ఇది రైతుల ప్రభుత్వం

- ఏపీఎల్‌డీఏ చైర్మన్ విజయకుమార్



పశుదాణాను అందజేస్తున్న విజయ్‌కుమార్

ఇందుకూరుపేట : సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో రైతుల ప్రభుత్వం నడుస్తోందని ఏపీ ఎల్‌డీఏ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని పున్నూరు, మైపాడు, ముదివర్తిపాళెం, కుడితిపాళెం, జంగంవానిదొరువు తదితర గ్రామాల్లో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశుదాణాను మంగళవారం ఉచితంగా సరఫరా చేశారు. ఈ సందర్భంగా పున్నూరులో జరిగిన కార్యక్రమంలో విజయ్‌కుమార్ పాల్గొని, మాట్లాడారు. మిచాంగ్ తుపాన్ వల్ల రైతులకు నష్టం వాటిల్లిందని, ఈ క్రమంలో సబ్సిడీపై వరి విత్తనాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఇప్పటికే పాడి రైతుల అభివృద్ధికి వినూత్న పథకాలను తీసుకొచ్చారన్నారు. జంగంవాని దొరువులో జరిగిన కార్యక్రమంలో సురేష్‌రెడ్డి పాల్గొని పాడి రైతులకు దాణా అందజేశారు. కార్యక్రమాల్లో మాజీ జెడ్పీటీసీ బీవీ రమణయ్య, ఇందుకూరుపేట పశుసంవర్ధకశాఖ ఏడీ మురళీకృష్ణ, పశువైద్యాధికారి హరిబాబు, సర్పంచ్ సంగం వెంకటయ్య పాల్గొన్నారు.

జెన్‌కో కూలింగ్ టవర్ ఓవర్ ఫ్లో

- పొలాలకు చేరిన ఉప్పునీరు



పొలాల్లో ఉప్పు నీటిని పరిశీలిస్తున్న అధికారులు

ముత్తుకూరు : మండలంలోని నేలటూరులో ఉన్న శ్రీదామోదరం సంజీవయ్య ఏపీజెన్‌కో ప్రాజెక్టులో ఒకటో యూనిట్‌కి చెందిన కూలింగ్ టవర్‌లో పైపులు బ్లాక్ కావడంతో మంగళవారం తెల్లవారుజాము నుంచి ఉప్పు నీరు ఓవర్ ఫ్లో అయ్యింది. ప్రాజెక్టు వెలుపల ప్రవహించిన ఉప్పు నీరు సుమారు 70 ఎకరాల మాగాణి భూముల్లోకి ప్రవేశించింది. దీంతో రైతులు ఒక్క సారిగి బెంబేలెత్తిపోయారు. వెంటనే తహసీల్దార్ బాలకృష్ణారెడ్డి, వ్యవసాయాధికారి జ్యోత్స్నరాణికి ఫిర్యాదు చేశారు. అధికారులు పొలాల్లో చేరిన ఉప్పునీటిని పరిశీలించారు. జెన్‌కో ఎస్ఈ రమణ కూడా పరిస్థితిని చూశారు. అనంతరం రైతులు సీఈ సుధీర్‌బాబును కలిసి, జరిగిన నష్టాన్ని వివరించారు. ఈ సమస్యను పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

ప్రజా సంక్షేమానికి వికసిత్ భారత్



మహిళకు గ్యాస్ స్టవ్ అందజేస్తున్న సర్పంచ్

మనుబోలు : ప్రజల సంక్షేమం కోసమే కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ సంకల్పయాత్రను నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ వేణుగోపాల్ అన్నారు. మండలంలోని కొమ్మలపూడిలో వికసిత్ భారత్ సంకల్పయాత్రను మంగళవారం నిర్వహించారు. ఇందులో ఆయన పాల్గొని ఉజ్వల్ పథకం కింద పేద మహిళలకు గ్యాస్ స్టవ్‌లు, సిలిండర్‌లను అందజేశారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సుబ్బరాజు, ఏపీఎం వనజాక్షి, ఏపీఓ రాజమ్మ, హౌసింగ్ ఏఈ రవికుమార్, ఈఓపీఆర్డీ కృష్ణవేణి పాల్గొన్నారు.

నేడు బ్రహ్మదేవిలో మంత్రి పర్యటన

ముత్తుకూరు : మండలంలోని బ్రహ్మదేవి పంచాయతీలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి బుధవారం ఉదయం పర్యటిస్తారని వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు మెట్టా విష్ణువర్ధనరెడ్డి మంగళవారం తెలిపారు. ఇందులో భాగంగా రంగాచార్యులకండ్రిగ, గురవయ్యసాల, లింగాయపాళెం, గిరిజనకాలనీ, మసీదువీధి, ఈదులవారిపాళెంలో నిర్మించిన సీసీరోడ్లు, సైడు డ్రెయిన్లు తదితర అభివృద్ధి పనులను ప్రారంభిస్తారన్నారు. పొట్టెంపాడులో 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్న ధాన్యం గిడ్డంగిని మంత్రి ప్రారంభిస్తారన్నారు.

యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ

ఇందుకూరుపేట : మిచాంగ్ తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ చేపట్టినట్లు విద్యుత్‌శాఖ ఎస్ఈ విజయన్ అన్నారు. మండలంలోని ఇందుకూరుపేట, మైపాడు విద్యుత్ ఉపకేంద్రాలను మంగళవారం ఆయన పరిశీలించి క్షేత్రస్థాయిలో జరిగిన నష్టాలను ఆరా తీశారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందుల్లేకుండా మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. ఆయన వెంట ఏడీ సునీల్ కుమార్, ఏఈలు నరసింహారావు, రమేష్‌బాబు తదితరులు ఉన్నారు.

ఘనంగా ప్రసన్న జన్మదిన వేడుకలు



కోవూరు : కేక్ కట్ చేస్తున్న నాయకులు

కోవూరు : కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా మంగళవారం ఘనంగా జరిగింది. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి బజార్ సెంటర్ వరకు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక బజార్ సెంటర్‌లో 64 కిలోల కేక్‌ను ఎమ్మెల్సీ రఘురామరాజు చేతుల మీదుగా కట్ చేయించారు. డీఏఏబీ చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, జెడ్పీటీసీ శ్రీలత, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, మండల ఏఏబీ చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మీకుమారి, సచివాలయ కన్వీనర్ ప్రసాద్, డీఎల్డీఏ డైరెక్టర్ కాటంరెడ్డి దినేష్‌రెడ్డి పాల్గొన్నారు.

నార్తురాజుపాళెంలో..

కొడవలూరు : ఎమ్మెల్యే ప్రసన్న పుట్టినరోజు సందర్భంగా నార్తురాజుపాళెంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జి.జ్యోతి, సర్పంచ్ బి.సుప్రియ, సచివాలయ మండల కన్వీనర్ కొండా శ్రీనివాసులురెడ్డి, ఎంపీటీసీ పి.అనిల్‌రెడ్డి, పార్టీ నేతలు ఎ.మోహనకృష్ణ, ఎం.రంగారెడ్డి, ఆర్.రాజేష్‌రెడ్డి, ఎన్.మాణిక్యరావు, పి.మధుసూధన్‌రెడ్డి, కరిముల్లా, నారపరెడ్డి, బి.శ్రీనివాసులు, సాయిమోహన్‌రెడ్డి, అక్కుల్‌రెడ్డి పాల్గొన్నారు.

అనాథాశ్రమంలో అల్పాహారం

ప్రసన్న జన్మదినం సందర్భంగా టపాతోపులోని విశ్వజనని అనాథాశ్రమంలో కొత్తవంగల్లు వైఎస్సార్‌సీపీ నేత సి.మనోహర్‌బాబు ఆధ్వర్యంలో అల్పాహారం ఏర్పాటు చేశారు. వైఎస్సార్‌సీపీ నేతలు వి.వెంకటేశ్వర్లు, సి.రామయ్య, సి.శూలం హరిబాబు, మాల్యాద్రి, వి.నవీన్, కె.శేషగిరిరావు, ప్రసాద్, నరసింహులు పాల్గొన్నారు.

కొత్తూరులో..

ఇందుకూరుపేట : ఎమ్మెల్యే ప్రసన్న జన్మదిన వేడుకలు మండలంలోని కొత్తూరులో ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నేత కైలాసం శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. తొలుత పోలేరమ్మకు పూజలు చేశారు. వైస్ ఎంపీపీ కైలాసం లావణ్య, నాయకులు వెంకురెడ్డి, రామచంద్రయ్య పాల్గొన్నారు.



కొడవలూరు : నార్తురాజుపాళెంలో..



ఇందుకూరుపేట : కొత్తూరులో..